ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (D.I.E.T) భీమునిపట్నం

# భీమిలి డైట్ సమాచార ప్రవంతి

సంపుటి 1 నవంబరు 2022 సంచిక 4




**District Institute of Education and Training**
**Bheemunipatnam, Visakhapatnam district.**

# Principal's Message

The institute feels proud to release the fourth edition of BHIMILI DIET SAMACHARA SRAVANTHI, an e- magazine, which has started in August 2022. This edition reflects the activities in DIET and activities by DIET. Though the first week of October is spent in holidays we could do many activities from the second week onwards. The new batch of students are welcomed on 7th of October. The new students are being oriented for 3 days regarding the functioning of DIET and other interventions of School Education department in our state as well as at the Central level. The prestigious ASER survey is conducted by DIET on 15.10.22 and 16.10.22 with 60 trainees and the DIET faculty. BheemiliDIET has extended its support to the KendriyaVidyalaya, NAD in conducting interviews for newly sanctioned BalVatika teacher recruitment. DIET faculty has actively involved in the TaRL trainings being conducted for the teachers of Primary schools apart from visiting the schools for extending academic support. Meanwhile the 2021-23 batch students have got ready with their period plans, teaching learning materials, tools of action research immediately after the ASER survey. After approving the plans the 21-23 batch students have been sent for first spell of Teaching Practice in the last week of October. One of the DIET faculty has undergone the online training on FLN provided by NCERT official YouTube channel as an Academic Task Force member. The 2022-24 batch students, though less in number compared with their seniors, are also started observing important days like EKTHA DIWAS, International Girl Child Day, UNO day, CYBER SECURITY MONTH. The trainees are sensitized on the cyber security by the faculty. The faculty is being congratulated on the successful implementation of UNITY WEEK activities like formation of human chain, traditional dress show, rallies, and street play to commemorate the birth anniversary of SardarVallabhai Patel from 25th October to 31st October to mark the theme EK



BHARAT SHRESHT BHARAT. The trainees have participated in a seminar on ECO DIWALI and celebrated ECO DIWALI also. The DIET faculty have sensitized the teachers regarding the queries related to conduct of Classroom Based Assessment through DIET YouTube channel as well as SCERT YouTube channel. Telugu Poem writing Competition is conducted for the school students across the district on the eve of ensuing children's day. Hope we will come with much more items in the next edition…. Until then….stay safe. Stay healthy.

*…… U. Manikyam Naidu*


**Editorial Board**

Chief Editor: Sri. U. Manikyam Naidu
Principal

Editor: Sri Ravi Gotteti
Lecturer in Phil & ICT.

Members: Sri. L. Sudhakar, Vice-Principal
Sri. G.G.S. Nageswar Rao, Lecturer
Smt. J. Madhavi, Lecturer
Kum. P.Meghana, Student Teacher
Sri. P. Vishnu Vardhan, Student Teacher
Photographer: Mr. V. Satwik Student Teacher


**లోపలి పేజీలలో……..**


అంతర్జాతీయబాలికదినోత్సవం….
కవర్ పేజి స్టోరీ బాలల దినోత్సవం..
భారత్ స్కౌట్స్ & గైడ్స్6
రాజ్యంగా దినోత్సవం7
ప్రపంచ గుడ్డు దినోత్సవం
అబుల్ కలాం ఆజాద్
RaRLశిక్షణలు
సైబర్ సెక్యూరిటీ అవగాహన
ఈ-కో దివాలి
గాంధి మార్గం జగతికే అనుసరనీయం
Role of DIET in ASER
Lanch of NCF for Foundational Stage
డైట్ వార్తలు




బాలికలలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే విద్యాలయాల లక్ష్యం కావాలి అని భీమునిపట్నం జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు అన్నారు. అక్టోబర్ 11 న శిక్షణ సంస్థలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాలికలు జ్ఞానంలో, దయలో, పోటీ తత్వంలో ముందు ఉంటారని, వాటిని సమాజం గుర్తించకపోవడం వల్లే వెనకబాటుతనం అవుతుందని,





అందుచేత సమాజంలోనూ, పాఠశాలలోను వారికి ప్రోత్సాహం అందించిన నాడు మంచి నాయకులుగా ఎదుగుతారని, వృత్తిలో నాయకత్వం, రాజకీయాలలో నాయకత్వం, సమస్యలను ప్రతిఘటించడంలో,పరిష్కరించడంలో నాయకత్వం వహిస్తారని అన్నారు. ఛాత్రోపాధ్యాయులు సౌమ్య, రమ్య , లక్ష్మి , ఇందుమతి, షేక్ బేగం మొదలగువారు బాలికల ఉన్నతి పై తమ భావాలను వినిపించారు. అధ్యాపకులు J.మాధవి, M.మహాలక్ష్మి. P.హరిణిగార్లుస్త్రీ విజయాలను వివరిస్తూ అవరోధాలను అధిగమించే మార్గాలను జరిగిన ఉదాహరణలతో తెలిపారు.



వైస్ ప్రిన్సిపాల్ ఎల్ . సుధాకర్ మాట్లాడుతూ బాలికల అంతర్గత శక్తి యుక్తులను తమ కార్యకలాపాలలో ప్రదర్శించాలని, మంచి ఆలోచనలను బహిర్గతం చేయాలని అన్నారు. కళాశాలఆవరణలో కీర్తి బృందం ప్రదర్శించిన స్కిట్ పలువురిని ఆకట్టుకుంది. అధ్యాపకులు గొట్టేటి రవి సెప్టెంబర్ 29 న విజయవాడలో జరిగిన Adolescence Conclave 2022 విశేషాలను, కౌమార బాలికలకోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు.





ఈకార్యక్రమంలో అధ్యాపకులుజి జి ఎస్ నాగేశ్వరరావు, త్రినాధరావు, షేక్ అల్లావుద్దీన్, సోమయాజులు తదితరులు పాల్గొన్నారు. సెమినార్లో మాట్లాడిన చాత్రో పాధ్యాయులకు ప్రశంసా పత్రాలు ప్రిన్సిపాల్ అందజేశారు.



# "The Children of today – The India of Tomorrow"




"Children are like buds in a garden and should be carefully and lovingly nurtured, as they are the future of the nation and the citizens of tomorrow". …the valuable words and statement was given by the first Prime Minister of Independent India Pandit Jawaharlal Nehru.

We all known a lot about Nehru as a freedom fighter, Politician and his personal life too, but we know very little about him as Cha-Cha. Today we search in that angle why children's day is celebrated on November 14th? Who called his Cha.. Cha.., relation of children with Nehru his works towards children his writings and so on…


**Children's Day on 14th November:**

Actually International Children's' Day is celebrated on November 20th all over the world every year. Up to 1963, India also celebrated Children's day on Nov 20th only after the death of Pandit Nehru on 27th May 1964, it was changed to his birth day Nov 14th as he loved and worked a lot for children. Pandit Jawaharlal Nehru was born on Nov 14th 1889 to Mothilal Nehru and Swarup Rani.



We must have a glance of his works towards Children:

1. In 1955 Nehru established Children's Film Society to create indigenous cinema exclusively for kids.
2. He is not only a good administrator but also worked with a vision. He established the most prominent Educational Institutions in India like AIIMS, IIT and IIM for children/youngsters of the country.
3. National Bravery Awards were established in 1958 for the children of below 18 years on the occasion of the Gandhi Jayanthi in 1957.



Harish Chandra mehrab received the first Bravery award on 1958 February 4th

Once Nehru attended the meeting at Ramlila ground, Red fort, Fire broke out because of short circuit and a tent cached it. Harish Chandra mehra, a 14 years old scout promptly ripped open the burning tent, saving the lives of hundreds of audience. Pandit Nehru advised to establish bravery awards for children and 1958 February 4th the first award was given to Harish Chandra by Nehru itself.

4. In Indian constitution also some rights are given to children significant works of Nehru was there in preparation of this…..
   a. Right to free & Compulsory Education for all children from age 6 – 14 years.
   b. Right to be protected from any hazardous employment.
   c. Right to early child hood care and education
   d. Right to be protected from abuse.
   e. Right to equal opportunities.
   f. Right to freedom and dignity and guaranteed protection of child hood and youth against exploitation.

**Cha-Cha ji**: Jawaharlal Nehru had immense love, care and affection for children. Any child close to their uncles than their father, they call their loved once as 'Uncle' in Hindi 'Cha-Cha'. We call Gandhiji as 'Bapu' means 'father'. Nehru is very close to him and 20 years younger to him. This also another reason to call him Cha-Cha.




His love towards children was not limited to India. One incident shows the significance. Nehru sent a

Baby elephant as a gift to the children of Japan which is named as Indira (his daughter's name) and was kept in Tokyo's Veno Zoo. The elephant became a star attraction at the zoo and enduring symbol of friendship between India and Japan. Nehru wrote a letter "To the children of Japan… "Indira is a fine elephant, very well behaved. I hope that when the children of India and the children of Japan will grow up, they will serve not only their great countries, but also the Asia and the world. So you must look upon this elephant Indira by name, as a messenger of affection and good will from the children of India. The elephant is a noble animal. It is wise and patient, strong and yet gentle. I hope all of us will also develop these qualities".



M.O. Mathai wrote in his book "My days with Nehru" (1979), 'Nehru saw in their innocent faces and sparkling eyes the future of India'. As a freedom fighter, Nehru spent much time in prison. He wasn't lost his attachment with daughter Indira Priyadarshini in childhood. He expressed in letters were published as books "Letters from a Father to his daughter" (1929) and "Glimpses of World history" (1934). These are all time famous literary books no other father wrote to his young daughter. Anyone can respond to their warm, affectionate tone and his lucid and spontaneous style. The wealth of information woven into them and his unique approach to historical facts is an added bonus communicating humanist values.




**Famous quotes by Cha-Cha Nehru:**

i) I may not have time for adults, but I have enough time for children

ii) Let us be little humble, let us think that the truth may not perhaps be entirely with us.

iii) The vast army of children across the world, outwardly different kinds of cloths and yet so very like another. If you bring them together, they play of quarrel is same kind of play. They do not think of differences amongst themselves, the difference between class and caste of colours or status. They are wises than their father or mother.

iv) As they grow up unfortunately their natural freedom is often eclipsed by teaching and behavior of elders. At school, they learn many things which are no doubt useful, but they gradually forget that essential thing to be human and king, playful and make life richer for ourselves and other.



Now we can say that this is the correct day to celebrate for children. The theme of 2022 International children's day is "A better future for every Child". National theme is "My family – My heart". We are celebrating 59$^{th}$ children's day this year. Childhood is a sweet memory of anyone's life. The celebrations of children's day makes it rich in their remembrances. Instead of celebrating it with pomposity in schools, why not bring a difference into the lives of children who are unprivileged while celebrating being a child, the fortunate once should be reminded about their good fortune to have all that they are endowed with while there are others which can barely feed of cloth themselves. Taking the fortunate children to homes that shelter street children and have befriend those kids, donating cloths, toys, books etc……

Let's have a wonderful "HAPPY CHILDRENS DAY"

…… B.V. Rama Lakshmi, S.A. (Eng). ZPHS, Aripak

# BHARAT SCOUTS AND GUIDES

## AWARDS AND RECOGNITION FOR YOUTH

### RAJYA PURASKAR FOR SCOUTS AND GUIDES

RajyaPuraskar Badge consists of the emblem of Bharat Scouts at the bottom, the Ashok Chakra at the top, and word *Seva* in Devanagari script in the centre surrounded by laurel.




Scouts /Guides who have already earned the qualifying Badges will have to attend a RajyaPuraskar testing camp organized by the state Association under the supervision of State Organizing Commissioner(s) where the knowledge and skills of the Scout will be retested after being qualified in the state testing camp. The Scouts/Guides will be eligible for the award of RajyaPuraskar Badge and Certificate. This award is presented by the Governor or Patron/President of the State Association on the recommendations of State Chief Commissioner and can be withdrawn under compelling circumstances by State Chief Commissioner.









Sri. L Sudhakar,
M.Sc., M.A., M.Ed., M.Phil.
Vice-Principal,
Govt. D.I.E.T., Bheemunipatnam,
Visakhapatnam dt.

**Trainings undergone:**
1. Scout Master (Basic)
2. Scout Master (Advanced)
3. Rover Scout Leader (RSL)

**Achievements:**
1. Founder RSL, Steel city open Rover Crew. Visakhapatnam.
2. Worked as Scout Master in Hindustan Shipyard Ltd., High School, & in ZPHS, Nadupuru, Visakhapatnam
3. 5 Students of Class 9th & 10th of ZPHS Nadupuru awarded Rastrapathi Puraskar (President Scout)
4. 10 students of Class 9th & 10th of ZPHS, Nadupuru awarded Rajya Puraskar (Governer Scout)

### PRESIDENT/RASTRAPATHI SCOUT/GUIDE/ROVER/RANGER








The President of India of Indian Union has been graciously pleased to issue a special certificate to eligible Scout/Guide/Rover/Ranger who qualifies the President Scout/Guide/Rover/Ranger certificate examination after serving as a RajyaPuraskar Scout /Guide/Rover/Ranger for at least 12 months (one year). The Chief National Commissioner shall issue suitable directions from time to time with respect to Badge, test, syllabus etc., and issue the standard of skills involved.



# భారత రాజ్యాంగ దినోత్సవం




ప్రతి సంవత్సరం నవంబర్ 26న ఇండియా... రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటోంది. దీన్నే 'సంవిధాన్ దివస్' అని కూడా అంటారు. ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవం (National Law Day)గా, ఉపాధ్యాయులు'సాంఘిక శాస్త్ర దినోత్సవం'గా కూడా జరుపుకుంటారు..రాజ్యాంగం ప్రభుత్వం సంవిధానం. ఇది సాధారణంగా వ్రాతపూర్వకంగా వుంటుంది. ఈ రాజ్యాంగంలో చట్టాలు, ప్రభుత్వాలు నడుచుకునే విధానాలు, ఆదేశిక సూత్రాలు, రాజ్యాంగపరమైన విధులు, విధానాలూ పొందుపరచబడి వుంటాయి. ప్రతి దేశానికి ప్రభుత్వమనేది సర్వసాధారణం అవసరం. ప్రతి ప్రభుత్వానికి రాజ్యాంగం అనేది అతి ముఖ్యమైంది. ప్రభుత్వం అనేది శరీరమైతే, రాజ్యాంగం అనేది ఆత్మ లాంటిది. ప్రభుత్వాలకు దిశా నిర్దేశాలు చూపించేదే ఈ రాజ్యాంగం.




1949 నవంబర్ 26న భారతదేశం... రాజ్యాంగాన్ని దత్తత (adoption) చేసుకుంది. అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ... రాజ్యాంగాన్ని స్వీకరించింది. ఈ కార్యక్రమంప్రస్తుత రాష్ట్రపతి భవనంలోని అశోకాహాలు నందు జరిగింది. 2017లో నేను జాతీయ అవార్డు అందుకోనేసమయంలోఅశోకాహాలులో రెండు గంటల సమయం గడిపే అవకాసం దొరికింది. రాజ్యాంగపరిషత్ సభ్యులు సమావేశమైన ఆప్రాంతం గురించి అక్కడి ఉద్యోగులు వివరిస్తుంటే ఒరకమైన భావోద్వేగానికి లోనుకావడం జరిగింది. 1950 జనవరి 26 నుంచి భారత్‌లో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఐతే... ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని మాత్రమే దేశ ప్రజలు ఎక్కువగా జరుపుకుంటున్నారు. ఈ రాజ్యాంగ దినోత్సవం కొత్తది కావడంతో... దీనికి అంతగా ప్రాచుర్యం కలగలేదు.పాఠశాల ల్లో రాజ్యాంగదినోత్సవం జరుపుకోవడం వలన బాలలలో, యువతలో క్రమేపి ప్రాచుర్యం పొందుతుంది.

2015 నవంబర్ 19న... కేంద్ర ప్రభుత్వం... నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటిస్తూ... గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన రాజ్యాంగ కమిటీకి అంబేద్కర్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఇది వరకు నవంబర్ 26న లా డే (law day)గా జరుపుకునేవారు. నవంబర్ 26న... రాజ్యాంగం ప్రాధాన్యం, అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి.ఆయన 1891 ఏప్రిల్ 14న జన్మించగా...1956 డిసెంబర్ 6న కన్నుమూశారు.




125వ జయంతి ఉత్సవాల్ని ఘనంగా జరపాలని నిర్ణయించుకున్న కేంద్ర ప్రభుత్వం. ప్రత్యేక కమిటీని వేసింది. దానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆ కమిటీ... ఏడాది పాటూ ఉత్సవాలు నిర్వహించింది. అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగంగా... రకరకాల కార్యక్రమాల్ని నిర్వహించారు. ఆ క్రమంలో... 2015 అక్టోబర్‌లో.. ముంబైలోని... అంబేద్కర్ జ్ఞాపిక దగ్గర... పునాది రాయి వేస్తూ... ప్రధాన మంత్రి నరేంద్రమోదీ... రాజ్యాంగ దినోత్సవ ప్రకటన చేశారు. అలా 2015 నుంచి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుగుతోంది.పేద బడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించారు. తన జీవితాన్ని ధారపోశారు. ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగిస్తుంది. చిన్నప్పటి నుంచి అంబేద్కర్ ఎన్ని కష్టాలు పడ్డారో, కష్టపడి ఎలా చదువుకున్నారో... ఈ రోజుల్లో చాలా మందికి తెలియదు. అందువల్ల ఆయన

జీవితంలోని ముఖ్య ఘట్టాలను నవంబర్ 26న విద్యర్థులు, ప్రజలకు తెలిసేలా స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వాలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తాయి.



ఈ సందర్భంగా ఓ చిన్న విషయాన్ని చర్చించుకుందాం... అంబేద్కర్ కాలంలో... ఎవరైనా విదేశాలకు పడవల్లో వెళ్తే... ఆయన వారు తిరిగి వచ్చేటప్పుడు కొన్ని పుస్తకాలు తెమ్మని కోరేవారు. అలా విదేశాలకు వెళ్లకుండానే అక్కడి లైబ్రరీల్లోని ఎన్నో పుస్తకాల్ని చదివేశారు అంబేద్కర్. అంతలా ఆయన పట్టుపట్టి చదువుకున్నారు. అందుకే రాజ్యాంగ నిర్మాతగా ఆయనే సరైన వారు అని అంతా భావించారు. ఇలాంటి ఎన్నో ప్రేరణాత్మక ఘటనలు ఆయన జీవితంలో ఉన్నాయి.నవంబర్ 26న కాలేజీలు, యూనివర్శిటీల్లో రాజ్యాంగంపై ప్రసంగాలు, డిబేట్లు నిర్వహిస్తారు. అలాగే... మాక్ పార్లమెంట్ వంటివి కూడా జరుపుతారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలపై విద్యార్థుల్లో అవగాహనను పెంచుతారు. సమాజం పట్ల వారిలో సేవానిరతిని పెంపొందిస్తాయి.


విదేశాల్లో కూడా భారతీయులు రాజ్యాంగ దినోత్సవాన్ని జరపాలని భారత విదేశాంగ శాఖ కోరింది. వివిధ దేశాల్లోని రాయబార కార్యాలయాల్లో ప్రత్యేక వేడుకలు జరుగుతాయి.

## రాజ్యాంగాన్ని రూపొందించడానికి చాలా రోజులు పట్టింది

రాజ్యాంగాన్ని రూపొందించడానికి 2 సంవత్సరాల, 11 నెలల 18 రోజులు పట్టింది. ఇది నవంబర్ 26, 1949 న పూర్తయింది. రిపబ్లిక్ ఆఫ్ ఇండియా ఈ రాజ్యాంగం 26 జనవరి 1950 నుండి అమలులోకి వచ్చింది. రాజ్యాంగం అసలు ప్రతిని ప్రేమ్ బిహారీ నారాయణ్ రైజాదా రాశారు. ఇది అద్భుతమైన కాలిగ్రఫీ ద్వారా ఇటాలిక్ అక్షరాలతో వ్రాయబడింది. రాజ్యాంగం అసలు కాపీలు హిందీ, ఆంగ్లం అనే రెండు భాషలలో వ్రాయబడ్డాయి. నేటికీ భారత పార్లమెంట్‌లో హీలియం నింపిన పెట్టెల్లో భద్రంగా ఉంచారు.

## భారత రాజ్యాంగాన్ని అందంగా చేతితో రాశారు..

భారత రాజ్యాంగాన్ని 'ప్రేమ్ బిహారీ నారాయణ్ రైజ్దా' అందంగా చేతితో ఇంగ్లీష్‌లో రాశారు. ఇందుకు ఎలాంటి ప్రతిఫలం తీసుకోలేదు. రాజ్యాంగంలోని ప్రతి పేజీలోను తన పేరును, చివరి పేజీలో తన పేరుతో పాటు తన తాతగారి పేరును లిఖించుకుంటానని కోరారు. అందుకు నెహ్రూ సమ్మతించారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా రాజ్యాంగంలోని ప్రతి పేజీని కళాత్మకంగా తీర్చిదిద్దిన వ్యక్తి నందలాల్ బోస్. ఇతనికి శాంతినికేతనలోని చిత్రకారులు సహకరించారు.




## రాజ్యాంగం ప్రధాన ఉద్దేశ్యం

దేశంలో నివసించే అన్ని మతాల ప్రజల మధ్య ఐక్యత, సమానత్వం ఉండాలని, వివక్ష లేకుండా ప్రజలందరూ హక్కులు పొందేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. భారత రాజ్యాంగంలో ప్రవేశిక వ్రాయబడింది. దీనిని భారత రాజ్యాంగ పరిచయ లేఖ అని పిలుస్తారు. ఈ ఉపోద్ఘాతంలో ఇది భారతదేశంలోని పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ,

సమానత్వం ప్రజల మధ్య సోదరభావాన్ని ప్రోత్సహిస్తుంది.రాజ్యాంగ మూలతత్వాన్ని మనం ప్రవేశిక ద్వారా తెలుసుకుంటాం.'రాజ్యాంగ లక్ష్యాలు – ఆశయాల తీర్మానాన్ని' పీఠికగా స్వీకరించారు. ప్రవేశిక ఆధారంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారు.




రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడానికి ప్రవేశిక దిక్సూచిలా ఉపయోగపడటమే కాకుండా, రాజ్యాంగ తాత్విక పునాదులను తెలుపుతుంది. 'పీఠిక' రాజ్యాంగానికి ఆత్మ, రాజ్యాంగంలో పొందుపరచిన రత్నం వంటిది' అని భారత పార్లమెంటు లోహిసార్ , హర్యానాకు ప్రాతినిధ్యంవహించినపార్లమెంటు సభ్యుడు, భారత రాజ్యాంగ సభ సభ్యుడు అయిన పండిట్ ఠాకూర్ దాస్ భార్గవ్ అభిప్రాయపడ్డారు.

రాజ్యంగా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం విశాఖపట్నం బీచ్ రోడ్ లో రన్ ఫర్ అంబేద్కర్ పేరిట 5 కిలోమీటర్ల పరుగును నిర్వహిస్తూ **'రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, నిజాయతీగా అమలుపరచడమే నిజమైన దేశభక్తి'** అని ప్రచారం చేస్తున్నారు. రాజ్యాంగాన్ని పవిత్ర గ్రంథంగా అనుసరించిననాడు దేశమే దేవాలయంగా మారుతుంది, వసుధైక కుటుంబం సాకారమవుతుంది.

..... Ravi Gotteti

## వివిధకమిటీలు-ఛైర్మన్లు.

- నియమ నిబంధనల కమిటీ - డా. బాబు రాజేంద్ర ప్రసాద్
- రాజ్యాంగ సారథ్య సంఘం - డా. బాబు రాజేంద్రప్రసాద్
- స్టాఫ్, ఫైనాన్స్ కమిటీ - డా. బాబు రాజేంద్రప్రసాద్
- జాతీయ జెండా అడ్‌హక్ కమిటీ - డా. బాబు రాజేంద్రప్రసాద్
- ముసాయిదా కమిటీ - బి.ఆర్.అంబేద్కర్
- రాజ్యాంగ సలహా సంఘం - సర్దార్ వల్లభభాయి పటేల్
- ప్రాథమిక హక్కుల కమిటీ - సర్దార్ వల్లభ బాయ్ పటేల్
- అల్ప సంఖ్యాక వర్గాల కమిటీ - సర్దార్ వల్లభ బాయ్ పటేల్
- రాష్ట్ర రాజ్యాంగాలపై కమిటీ - సర్దార్ వల్లభ బాయ్ పటేల్
- ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ - జేబీ కృపలాని
- అల్ప సంఖ్యాక వర్గాల ఉపకమిటీ - హెచ్‌సీ ముఖర్జీ
- యూనియన్ పవర్స్ కమిటీ - జవహర్‌లాల్ నెహ్రూ
- కేంద్ర రాజ్యాంగ కమిటీ - జవహర్‌లాల్ నెహ్రూ
- కేంద్ర అధికారాల కమిటీ - జవహర్‌లాల్ నెహ్రూ
- సుప్రీంకోర్టు సన్నాహక కమిటీ - వరదాచారి
- ఆర్డర్ ఆఫ్ బిజినెస్ కమిటీ - కేఎం మున్షీ
- ఈశాన్య రాష్ట్రాల హక్కుల కమిటీ -గోపీనాథ్ బోర్డో లాయిడ్
- హౌస్ కమిటీ - భోగరాజు పట్టాభి సీతారామయ్య
- పార్లమెంటరీ నియమనిబంధనల కమిటీ - జి.వి.మావలాంకర్
- రాజ్యాంగ సలహా సభ్యుడు - బెనగల్ నర్సింగ్ రావు




Dr. Rajendra Prasad signing the Indian Constitution

Sardar Vallabhbhai Patel addressing the members at the time of the signing of the Indian Constitution

Members of the Union Cabinet signing copies of the new Constitution of India. From right, Jairamdas Daulatram, Rajkumari Amrit Kaur, Dr John Mathai, and Sardar Vallabhbhai Patel, Deputy Prime Minister. Labour Minister Jagjivan Ram is behind Sardar Patel.




గుడ్ల వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ, అందులో పోషక విలువలను చాటేందుకు ప్రపంచ గుడ్డు దినోత్సవం జరపాలని ఇంటర్నేషన్ ఎగ్ కౌన్సిల్ నిర్ణయించింది. 1996లో వియన్నాలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఏటా అక్టోబర్ రెండో శుక్రవారం నాడు ప్రపంచ గుడ్డు దినోత్సవం జరుపుకుంటున్నారు.2022 అక్టోబర్ 14న భీమిలి డైట్లో ప్రపంచ గుడ్డుదినోత్సవాన్ని నిర్వహించారు.



ఉడికించిన గుడ్డులో పొటాషియం, ఐరన్, జింక్, విటమిన్-ఇ పుష్కలంగా ఉంటాయి.ఒక గుడ్డు నుంచి 6.29 గ్రాముల ప్రోటీన్తో పాటుగా 78 క్యాలరీలు అందుతాయని,గుడ్డులో మాంసకృత్తులు సమృద్ధిగా ఉండడం వల్ల మనిషి ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు దోహదపడుతుంది. ముఖ్యంగా కండర నిర్మాణానికి ఎంతో మేలు చేస్తుందని,కోడి గుడ్డులోని ప్రోటీన్ శరీరానికి శక్తిని అందించడమే కాకుండా కంటి చూపు మెరుగ్గా ఉండేందుకు దోహదపడుతుందని, ప్రతి రోజు గుడ్డు తినేవారిలో కంటి సమస్యలు తక్కువగా వస్తాయని బయాలజీ అధ్యాపకుడు షేక్ అల్లాఉద్దీన్ అన్నారు."గుడ్డు తింటే ఐ సైట్, శుక్లాలు వచ్చేఅవకాశం బాగా తగ్గుతుంది. గుడ్డులో విటమిన్-ఎ ప్రధానమైన పోషకం. కంటి చూపు మందగించడం



వంటి సమస్యలను అధిగమించేలా గుడ్డులో ఉండే జింక్, సెలీనియం, విటమిన్-ఇ వంటివి తోడ్పడతాయని, విటమిన్-డీ కూడా గుడ్డులో పుష్కలంగా ఉంటుందని. శరీరానికి ఎండ తగలకపోవటం, సరైన పోషకాహారం తీసుకోకపోవటం వల్ల ప్రస్తుతం అత్యధికులు విటమిన్-డీ లోపంతో బాధపడుతున్నారని అలాంటి సమస్యలను అధిగమించేందుకు గుడ్డు మేలు చేస్తుంది"అని ఆయన వివరించారు.

గుడ్డు ద్వారా దేహానికి అవసరమైన పోశాకాలన్ని అందించాలన్న ఉద్దేశ్యం తోనే జగనన్న గోరుముద్దపథకంలోప్రతిరోజు విద్యార్థులకు ప్రభుత్వం గుడ్డు అందించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ మాణిక్యం నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయులు ఉడికించినగుడ్లతో ప్రదర్శన నిర్వహించారు.*

# దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలామ్ ఆజాద్



స్వతంత్ర్య భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్కలాం ఆజాద్ జన్మదినమైన నవంబరు 11ను జాతీయ విద్యా దినంగా జరుపుకుంటున్నాం.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్కలాం ఆజాద్ జన్మ దినమైన నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. అబుల్కలాం భారతదేశ మొదటివి ద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. ఈ ఏడాది మౌలానా అబుల్కలాం ఆజాద్ గారి 134 వ జయంతిని మనం జరుపు కుంటున్నాం.



స్వాతంత్ర్యసమరయోధుడిగా.. భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖా మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ పని చేశారు. ఆయన అసలు పేరు'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్కలాం' అనేదిబిరుదు.'ఆజాద్' అనేది ఆయన కలం పేరు. 1888 నవంబరు 11న మక్కాలో అలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్దంపతులకు అబుల్ కలాం జన్మించారు. ఆయన అరబిక్, ఇంగ్లిష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావీణ్యుడు. మౌలానాఆజాద్.. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించారు. గాంధీజీ ప్రారంభించిన "సహాయనిరాకరణ" ఉద్యమాన్ని సమర్థించి 1920లో భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశించినాడు. 1923లోఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక సెషన్



అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మౌలానా ఆజాద్ గాంధీజీ 'ఉప్పు సత్యా గ్రహంలో' పాల్గొని 1930 లో అరెస్టు అయ్యారు. అతనిని ఒక సంవత్సరంన్నరపాటు మీరట్జైల్లో ఉంచారు .ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లోపాల్గొని 10 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించారు .స్వయంగా సాహితీవేత్త అయిన మౌలానా 'ఇండియా విన్స్ ఫ్రీడమ్'ను రాశారు.

**సమగ్రవిద్యావిధానరూపకల్పనకుపునాదులు**

స్వాతంత్ర్యం అనంతరం ఏర్పడిన మొదటి ప్రభుత్వంలో సుదీర్ఘంగా 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పనిచేసి దేశంలోని విద్యా సంస్కరణలకు విశేషమైన కృషి చేశారు. దేశంలో సమగ్ర విద్యా విధాన రూపకల్పనకు పునాదులువేశారు.



**విద్యాభివృద్ధికిబీజం**

బ్రిటిషుపాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైనభారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, సంగీతం, సాహిత్యాల వికాసానికి చేయూత నిచ్చారు. ఇక

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత. 1948లో ప్రాథమిక, ఉన్నత విద్యకు, 1952లో సెకండరీ విద్యకు ప్రత్యేక కమిషన్‌లు ఏర్పాటు చేశారు. ఆయన విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన తొలి ఐదేళ్లకాలంలోనే UGC, ICCR, AICTU, CINR వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలతో పాటు



ఖరగ్‌పూర్‌లో సాంకేతిక విద్యాసంస్థను ఏర్పాటుచేశారు. వీటితోపాటు సంగీత, సాహిత్య, లలిత కళల సర్వతో ముఖాభివృద్ధికి అకాడమీలను ఏర్పాటు చేశారు. స్వయం ప్రతి పత్తి సంస్థలైన భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి, సంగీత, నాటక అకాడమీ, సాహిత్య అకాడమీ, ఆర్ట్స్ అకాడమీలను ఆయన స్థాపించారు.

**భారతరత్న మౌ..** .
భారతవిద్యారంగానికిమౌలానాచేసినసేవలకుగుర్తుగా1992లోభారతప్రభుత్వంఆయనకుఅత్యున్నతపౌరపురస్కారమైన'భారతరత్న' ఇచ్చిగౌరవించింది. అంతేకాకుండాభారతవిద్యారంగాన్నిపరిపుష్టంచేసి.. విద్యావిధానంలోకొత్తపోకడలు



సృష్టించి దేశాభివృద్ధికి దారులు వేసిన ఆమహానుభావుడి జన్మదినమైననవంబరు11ను జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 1958 ఫిబ్రవరి22న మౌలానా అబుల్ కలం ఆజాద్ పరమపదించారు'

.

****************************************************************************************************

## కేంద్రీయవిద్యాలయాల ఇంటర్వ్యూబోర్డులో డైట్లెక్చరర్



కేంద్రీయ విద్యాలయం లో నూతనంగా ప్రవేశపెట్టిన బాలవాటికసందలి ఉపాధ్యాయ పోస్టులకైనిర్వహించినఇంటర్వ్యూ లకైనియమించిన ఇంటర్వ్యూ బోర్డు నందు సభ్యునిగా డైట్ అధ్యాపకుడు జిజిఎస్నాగేశ్వరరావునియమితులైనారు. అక్టోబర్ 14 న NAD నందలికేంద్రీయ విద్యాలయం లో జరిగిన ఎంపికఇంటర్వ్యూలలో పాల్గొన్నారు.

## రామకృష్ణ మిషన్నుండిబహుమతులు

విశాఖపట్నం రామకృష్ణ మిషన్ నిర్వహించిన స్వామి వివేకానంద జీవిత చరిత్రపై జిల్లాస్థాయిలో నిర్వహించిన పరీక్షలో టాప్ టెన్ గా నిలిచిన ఛాత్రోపాధ్యాయులకు బహుమతి ప్రధానం అక్టోబర్ 14 న జరిగింది.




రామకృష్ణ మిషన్ ప్రతినిధులు సర్టిఫికెట్స్, బుక్స్ ను విజేతలకు డైట్ అధ్యాపకుల ద్వారా అందజేశారు.

ఈ సందర్భంగా కళాశాలకు స్వామి వివేకానంద వాక్యాల పటాన్ని బహుమతిగా అందజేశారు.

# TaRL

Teaching at the Right Level (TaRL) is a holistic approach to improving foundational skills, and each component is essential to its success. TaRL, an approach pioneered by Indian NGO Pratham, targets the root of the learning crisis by transforming the structures that lead to it. The approach works by dividing children (generally in Grades 3 to 5) into groups based on learning needs rather than age or grade; dedicating time to basic skills rather than focusing solely on the curriculum; and regularly assessing student performance, rather than relying only on end-of-year examinations.




Teaching at the Right Level (TaRL) is an evidence-based approach pioneered by Pratham that moulds classroom instruction to a child's learning level. The crux of the approach is grouping children according to their learning levels, focusing on foundational reading and mathematics skills, and targeting instruction to a child's current level.

A 5-day state level Master Trainers/ Resource Persons training programme was held at SCERT AP during 27.06.2022 to 01.07.2022.



Training programme for primary teachers on TaRL was conducted at mandal level in the erstwhile district. All the primary teachers are instructed to attend to this training in any of the two spells. Each spell was schedule for 4 days. Two days each were dedicated for Maths and Telugu. DIET faculty visited various training centres in the district and offered suggestions for children learning enhancement.

















# 'సైబర్ సెక్యూరిటీ పై అవగాహన అవసరం'

ప్రస్తుత కాలంలో ప్రతి వ్యక్తి ఆన్లైన్ కార్యకలాపాలు చేయవలసిన అవసరం ఏర్పడుతూ ఉందని, స్మార్ట్ఫోన్ వాడకంలో కొన్నిసార్లు ఇతరులవలన సమస్యలకు లోను కావలసిన వస్తుందని, వాటి నుండి రక్షణ కోసం సైబర్ సెక్యురిటీ పై అవగాహన అవసరమని డైట్ ICT అధ్యాపకుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యయ అవార్డు గ్రహీత గొర్లేటి రవి అన్నారు. అక్టోబరు నెల సైబర్ సెక్యురిటీ అవగాహన మాసం సందర్భంగా ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు అధ్యక్షతన అక్టోబర్21న జరిగిన అవగాహన కార్యక్రమంలో గొర్లేటి రవి ముఖ్యోపన్యాసం చేసారు.

కంప్యూటర్ భద్రత లేదా సైబర్ భద్రత లేదా సమాచార భద్రత అనేది కంప్యూటర్, హార్డ్వేరు, సాఫ్టువేరు లేదా అందులో ఉన్న సమాచారం దొంగిలించ బడకుండా, పాడుచేయకుండా పనిచేసే ఒక రక్షణ వ్యవస్థ అని, కంప్యూటర్ అందించే సేవలకు అంతరాయం కలిగించడాన్ని, లేదా వాటిని తప్పుదారి పట్టించడాన్ని అడ్డుకోవడం కూడా కంప్యూటర్ భద్రతలో భాగమే అని అన్నారు.2022 సంవత్సరంలో**'సైబర్లో మిమ్మల్ని మీరు చూసుకోండి'** అనే ముఖ్యాంశంతో**'డిజిటల్ సెక్యురిటీ ఆఫ్ ఇండియా'** (DSCI)సంస్థ అక్టోబర్ నెలను 'జాతీయ సైబర్ రక్షణ అవగాహనా మాసం'గా నిర్వహిస్తుందని తెలిపారు.

ఫేస్బుక్, వాట్సాప్, ఈమెయిల్ మొదలగు ఖాతాలు ఉపయోగించే సందర్భంలో వ్యక్తులు చేసే పొరపాట్లు లేక నేరస్తులు ద్వారా నష్టం జరిగే ఉన్న అవకాశాలను వాటి నివారణ ఉపాయాలను వివరించారు. ఛాత్రోపాధ్యాయులు తమ కంప్యూటర్లను,టాబ్స్,స్మార్ట్ చరవాణిలను ఉపయోగించేటప్పుడు పాటించవలసిన సైబర్ భద్రతా నియమాలు గురించి, ఇంటర్నెట్ కేఫ్ లలోని కంప్యూటర్స్ వినియోగించడంలోతీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి అవగాహన కలిగించారు.




ఈ సందర్భంగా విద్యార్థులు సైబర్ భద్రతను తెలిపే అంశాలు గల ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ అధ్యాపకులు G.G.S. నాగేశ్వరరావు, Sk. అల్లావుద్దీన్, S. త్రినాధరావు, J. మాధవి, M. మహాలక్ష్మి,సోమయాజులుతదితరులు పాల్గొన్నారు




# పర్యావరణ దీపావళి శ్రేయస్కరం

జనహిత దీపావళిని పర్యావరణ సహితంగా జరుపుకోవడం మన బాధ్యత అని డైట్ ప్రిన్సిపాల్ యు.మాణిక్యం నాయుడు అన్నారు.అక్టోబర్23 వతేదిన(ఆదివారం) ఉదయం జిల్లా విద్యా శిక్షణ సంస్థలో ఈకో- దీవాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శబ్ద కాలుష్యం వల్ల అనేక పక్షులు మృత్యువాత పడుతున్నాయని, పక్షులు అతిశబ్దాన్ని భరించలేవని, బాణాసంచా పేలుళ్ల వల్ల వాటికి తీవ్ర నష్టం జరుగుతుందని అందుచేత దీపాలతో మాత్రమే దీపారాధనతో పండగ జరుపుకోవాలని, పర్యావారనహిత మతాబులు వినియోగించాలని కోరారు.

జీవ శాస్త్ర అధ్యాపకులు అల్లావుద్దీన్ బాణా సంచాలో వాడే రసాయనాల వల్ల, పొగద్వారా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, వాయు కాలుష్యం వలన జరిగే నష్టం గూర్చి వివరించారు.




ఛాత్రోపాధ్యాయులు కాగితంతో తయారుచేసిన పటాకాలను పేల్చి సందడిగా దీపావళి జరుపుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, అధ్యాపకులు అల్లావుద్దీన్, నాగేశ్వరరావు, సోమయాజులు, గొట్టేటి రవి, తదితరులు పాల్గొన్నారు.

# డైట్‌లో ఐక్య రాజ్య సమితి దినోత్సవం




ప్రపంచదేశాల్ని ఏకతాటిపై తెచ్చేందుకు ప్రయత్నిస్తు, ప్రజలు. శాంతి. పురోగతి. భాగస్వామ్యాల శక్తి." ప్రపంచ శాంతి మరియు భద్రతను భద్రపరచడానికి ఐక్యరాజ్యసమితి చేస్తున్న సేవలు అమోఘమని డైట్ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు అన్నారు.

భీమునిపట్నంజిల్లా విద్య శిక్షణా సంస్థలో అక్టోబర్22 న ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని నిర్వహించారు. 24వ తేదీనదీపావళిశెలవు దినంకారణంగా శనివారం ఈ సెమినార్ కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ సందర్భంగా విద్యార్థులు ఐక్యరాజ్యసమితి సేవలను అందలి అనుభంధ సంస్థల సేవల గూర్చి మాట్లాడారు. ప్రధమ సెమిస్టరు ఛాత్రోపాధ్యాయులు ఐక్యరాజ్యసమితి

ఉద్దేశాలు, లక్ష్యాలు మరియు అనుబంధ సంస్థల లక్ష్యాలు మొదలగునవి చార్ట్ ల పై ప్రదర్శించారు. సాంఘిక శాస్త్ర అధ్యాపకుడు త్రినాథ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్, గొట్టేటి రవి, అల్లావుద్దీన్, సోమయాజులు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## టీచర్ గా నా అనుభవం

నా పేరు షబానా సిరాజ్.2010లో నేను మొదటిగా ఉపాధ్యాయురాలుగా మాడుగుల మండలంలో గాదిరాయి గ్రామంలోనిపాఠశాల



చేరాను. అంతా ఏదో కొత్తగా చేయాలని తాపత్రయం. భయం, సంతోషం, ఆత్రుత, ఉత్సాహం. ఉద్యోగంలో వినూత్నంగా చేయాలి అనే ఆలోచన. మొట్టమొదటిసారిగా తరగతి గదిలోకి ప్రవేశించాను. విద్యార్థులు అందరూ కూడా పలకరించారు. వారి మొహాలలో ఆనందం, ఆశ్చర్యం. వారిలో ఉండే ప్రేమ నన్ను ఎంతో ఆకర్షించాయి. అప్పట్లో అంటే 12 సంవత్సరాల కిందట ఈ ప్రొజెక్టర్స్, ఆడియో విజువల్స్, స్మార్ట్ ఫోన్స్ అంతగా అందుబాటులో లేవు. ముందుగా వాళ్ళ నోట్స్ చూశాను. అవన్నీ కూడా ఓ చిత్తు కాగితాల పుస్తకాల మాదిరిగా ఉన్నాయి. అ.వన్నీ మార్పించాను. మంచి క్వాలిటీ పుస్తకాలలో వాళ్లకి రాయాలని, గీయాలి అనే కోరికలు కలిగించే విధంగా పుస్తకాలు మార్చాను. రైటింగ్ స్కిల్ పెంపొందించడం కోసం ఫోర్ రూల్ బుక్స్ ని పరిచయం చేశాను. ఎక్కువమంది చాలా యాక్టివ్గా నేర్చుకున్నారు. వారిలో ఆసక్తి కలిగించడం కోసం రైమ్స్ నేర్పించాను. వారిలో మార్పులు చూసి నాకే ఆసక్తి కలిగి ఆడియో డివైస్ ని తీసుకెళ్లి దాని ద్వారా కొత్త కొత్త రైమ్స్ నేర్పించాను. మొదటి తరగతి పిల్లలు ఇంగ్లీష్లో ప్లేడ్జ్ (ప్రతిజ్ఞ) చెప్పలేము అన్నారు. అప్పట్లో ప్రేయర్ తెలుగులో మాత్రమే జరిగేది.దానికి భిన్నంగా రెండు నెలల లోనే మొదట తరగతి విద్యార్థులతో ఇంగ్లీషులో ప్రతిజ్ఞ, తెలుగులో పద్యాలు స్పష్టంగా చెప్పగలిగేటట్లు చేశాను. అప్పుడే నేను సాధించగలను అన్న కాన్ఫిడెన్స్ నాలో మొదలైంది. టీచర్స్ తలచుకుంటే పిల్లల చేత ఎన్నో అద్భుతాలు చేయించొచ్చు అనిపించింది. మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్ నిర్వహించినప్పుడు ఇంక్యుబేటర్, సోలార్ సిటీ ఇంకా అనేక మోడల్స్ ను విద్యార్థులతో తయారు చేయించి బహుమతి అనుకున్నాం. అప్పుడు వచ్చిన ప్రశంస విద్యార్థులతో పాటు నాకు చాలా ఆనందం కలిగించింది. వెనుకబడ్డ విద్యార్థుల కోసం ఆల్ఫాబెట్స్ ను సిడి లపై కలర్ పేపర్స్ అంటించి అక్షరాలు రాసి వారి మెడలో ఐడీ కార్డుగా వేసేదాన్ని రోజంతా ఒకరినొకరు ఈ పేర్లతోనే పలకరించుకుంటూ అక్షరాలను గుర్తుపట్టడం నేర్చుకున్నారు. అలానే పదాలు, అంకెలు ఫేస్మాస్కులుతయారుచేసి విద్యార్థులకు పరిచయం చేసాను. విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని సృజనాత్మకతను వారి సర్వతో ముఖాభివృద్ధి చెందుటకు మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతంనేను చినగదిలిమండలం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సంతపాలెంలోసెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేస్తున్నాను. ఈ విద్యా సంవత్సరంలో మొదటి తరగతి విద్యార్థుల కోసం'జాలి ఫోనిక్స్' పై శిక్షణ తీసుకున్నాను. ఇది ఒక అద్భుతమైన కోర్సు. దీనిని ప్రతిరోజు నా తరగతి గదిలో అమలు చేస్తున్నాను. విద్యార్థులకు ఇంగ్లీష్ అక్షరాలు, పదాలనుశబ్దాలద్వారా నేర్చుకుంటున్నారు. త్వరలో మంచి ఫలితాలు ఇస్తుందని ఆశిస్తున్నాను

# Induction Programme for New Batch 2022-24.

*The Diploma in Elementary Education (D.El.Ed) programme is a 2 year teacher training programme with four semesters intended to train teachers for elementary stage pf education that is from classes 1 to 8. It is a skill oriented programme based on theory and a lot of - practice.*

*The main aim of teacher training programme is to prepare reflective practitioners on 'why' and 'how' of the educational policies. Hence, student teachers are able to reflect critically on their teaching practices to improve further.*



*During the first week of the course, institutions shall arrange orientation to the students on the issues viz. Facilities offered, Functions of institution, Salient features of D.El.Ed course, Roles and responsibilities of trainee teachers, Practicum, Syllabus and subjects of 4 semesters etc.This year D.El.Ed course commenced from 7th October, 2022 with an enrolment of 47 students selected through DEECET-2022 conducted by Department of School Education, Andhra Pradesh.*

*Orientation Programme for newly admitted batch (2022-2024) was conducted for three days from 11th to 13th October, 2022. Respected Principal Sri U. Manikyam Naidu addressed the students and he briefly explained the objectives of the course. He introduced faculty members and departments of DIET.*

*Vice principal Sri. L. Sudhakar presented a detailed explanation on Objectives of D.El.Ed course followed by presentation of Sri S. Trinadha Rao on the Roles and Responsibilities of teacher trainess and created awareness on culture of DIET, rules and regulations to be followed by stludebt teachers throughout their training period. Post lunch session started with explanation on Salient features of Right Education Act-2009. She illustrated how the act safeguards the rights of disable children and children with special needs. Finally the session concluded after presentation of Sri Sk. Allauddin about Seminars and workshops that will be scheduled periodically.*

*Second day's sessions commenced with presentation of Smt. J.Madhavi on Papers of the course in all 4 semesters, Syllabus and Scheme of Evaluation of theory and practicum in both internal and external examinations. In next session Sri G.G.S. Nageswara Rao explained in detail about the practicum procedures of Institutional Observation Programme, Teaching Practice and Internship and Action Research. In post lunch session Sri. Allauddin explained the process of recording the observations and reflections of students during teaching practice. Sri G. Ravi discussed the Initiatives in Schools Education planned and implemented by SamagraShiksha, and the role played by DIET in making those programmes successful.*

*Third day Smt. P. Harini stated the salient features of NCF 2005 and NEP 2020, followed by presentation on Need and significance of Action Research in solving problems related to Teaching learning and adjustment problems of children. In afternoon session Sri C.A. Somayajulu discussed the role of ICT in School education and Initiative namely DIKSHA and NISHTHA. Finally the orientation programme was concluded with lintroducing Day End Activities and cultural activities and celebrations on important occasions by Smt. Mahalakshmi.*



*All the student teachers actively participated in the above programme and understood the course objectives, different government policies, initiatives of S.S.A. They were eagerly waiting to participate in curricular and co-curricular and extracurricular activities.*



**Smt. J. Madhavi, lecturer in Psychology.**

# గాంధీ మార్గం జగతికే అనుసరనీయం



అక్టోబర్ 2 న గాంధీ జయంతి సందర్భంగా జిల్లా విద్యా శిక్షణ సంస్థలో ప్రిన్సిపాల్ యు. మాణిక్య నాయుడు అధ్యాపకుడు నాగేశ్వరరావు గారు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గాంధీ మార్గం నేటికీ ఆచరించదని, సత్య, అహింసలతోనే ఎంతటి కష్ట కష్టతరమైన గమ్యాన్నయినా సాధించవచ్చని తెలిపారు.



గాంధీ జయంతిని 'ఖైదీల సంక్షేమ దినం'గా విశాఖపట్నంఆరిలోవ నందలి కేంద్ర కార్యా కారాగారం(Central Prison) లో కొనియాడారు.




ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ఆహ్వానింపబడిన డైట్ అధ్యాపకుడు గొట్టేటి రవి మాట్లాడుతూ సత్యం కోసం భారత స్వాతంత్రం కోసం మహాత్ముడు అవలంబించిన మార్గాలను ఆయనను అహింసా పోరాటం వైపు పురిగొల్పిన సంఘటనలను ఖైదీలకు వివరిస్తూ సత్యం, అహింస, నిగ్రహం, పతనం, అంకితభావం, సేవాగుణం మొదలగునవి ఆయుధాలుగా మలచుకొని విజయం సాధించారని, వీటిని అనుసరించిన వారు మహనీయులుగా, మహాత్ములుగా మారగలరని ఆయన అన్నా .




ఈ సందర్భంగా విద్యార్థులచే పలు దేశభక్తి ని రగిలించే సాంస్కృతిక కార్యక్రమాలు కేంద్రకారాగారంలో నిర్వహించారు.

# The Role of DIET in ASER 2022

ASER stands for Annual Status of Education Report. This is an annual survey that aims to provide reliable annual estimates of children's schooling status and basic learning levels for each state and rural district in India. ASER has been conducted every year since 2005 in almost all rural districts of India. ASER is the largest citizen-led survey in India. It is also the only annual source of information on children's learning outcomes available in India today. Unlike most other large-scale learning assessments, ASER is a household-based rather than school-based survey. This design enables all children to be included – those who have never been to school or have dropped out, as well as those who are in government schools, private schools, religious schools or anywhere else.



In each rural district, 30 villages are sampled. In each village, 20 randomly selected households are surveyed. This process generates a total of 600 households per district, or about 300,000 households for the country as a whole. Approximately 600,000 children in the age group 3-16 who are resident in these households are_surveyed.



Information on schooling status is collected for all children in the age group 3-16 living in sampled households. Children in the age group 5-16 are tested in basic reading and basic arithmetic. The same test is administered to all children. ASER tools and procedures are designed by ASER Centre, the research and assessment arm of Pratham. The survey itself is coordinated by ASER Centre and facilitated by the Pratham network. It is conducted by close to 30,000 volunteers from partner organizations in each district. All kinds of institutions partner with ASER: colleges, universities, NGOs, youth groups, women's organizations, self-help groups and others. After district level training, a team of two surveyors is assigned to each sampled village, where they spend two days (usually Saturday and Sunday) conducting the survey.

**ASER 2022 in Visakhapatnam District:**



As every year the DIET trainees are given the responsibility of volunteering the survey. 60 trainees are identified, oriented by the representatives of PRATHAM (Master Trainers) Ms. K. Sravani and Mrs. M. Harika in DIET, Bheemunipatnam on 13.10.22 & 14.10.22.





The trainees have conducted the survey on 15.10.22 and 16.10.22. The identified villages are spread in the newly formed 3 districts. Out of 30 villages 6 villages are taken from ASR district, 15 villages from Anakapalli district and 9 villages from Visakhapatnam districts. The selection of the villages is done based on the UDISE codes from the ASER centre, New Delhi.



DIET facultySmt. J. Madhaviand Sri. Ravi Gotteti have co-ordinate the conduct of Survey in the district under the guidance of Sri U. Manikyam Naidu, principal of DIET. The district level survey has been conducted successfully by DIET students














# Launch of National Curriculum Framework (NCF) for Foundational Stage 2022

The NCF for Foundational Stage 2022 developed by NCERT is launched by the Ministry of Education, Government of India in the last week of October 2022.This NCF aims to build a curriculum framework for the Foundational Stage that realizes the goals of NEP 2020, taking into account the extensive worldwide research on ECCE, leveraging the rich ECCE traditions of India, and building on the recent initiatives already launched such as NIPUN Bharat and Vidya Pradesh, in order to have an early childhood care and learning eco-system for all of India's children that is second to none in the world.




NIPUN (National Initiative for Proficiency in Reading with Understanding and Numeracy) Bharat is the National Mission for attaining the goals of Foundational Literacy and Numeracy (FLN).

VidyaPravesh has been developed by NCERT for students entering Grade 1. It will be transacted over three months, with four hours a day devoted to familiarizing children with the school environment and to provide experiences for maintaining well-being. The Balvatika programme before Grade 1 which is meant to prepare children with cognitive and linguistic Competencies that are prerequisites for learning to read, write and develop number sense through a play-based approach.

NEP 2020 squarely lays out the challenges of ECCE in India - 'quality ECCE is not available to crores of young children, particularly children from socio-economically disadvantaged backgrounds', and makes a clear commitment to addressing these challenges with strong investment, and thereby providing universal provisioning of quality early childhood development, care, and education 'as soon as possible, and no later than 2030.' (NEP 2020 1.1).



The Foundational Stage is a single curricular and pedagogical phase which comprises five years of flexible, multilevel, play and activity-based learning for children between 3 and 8 years of age. NEP 2020 sees these early years as critical to development and learning. Education in these years must focus on developing foundational capacities and skills. These comprise cognitive, linguistic, and socio-emotional skills for the development of which the early years represent the most sensitive period. They prepare the bedrock for children to learn academic reading and writing and numeracy as they mature as well as provide a foundation for lifelong learning.

As a part of this in Andhra Pradesh Balvatika has been introduced in 50 KendriyaVidyalayas. KendriyaVidyalaya NAD, Visakhapatnam is one among the identified 50 KVs in A.P. Recently teachers recruitment for VidyaPravesh, BaalVatika 1 & 2 has been undertaken by KV NAD. The student admission

process has also started with short listing the students through lottery method. Two sections with 30 students in a section are sanctioned for admissions.The live programmme of launching of NCF for Foundational Stage & Bal Vatika which is streamed through NCERT Official Youtube channel watched by D.El.Ed students and faculty in D.I.E.T. on 20.10.22.



....... G.G.S. Nageswara Rao,
District Task ForceMember, Nipun Bharat

## నీతి ఆయోగ్ విశాఖ స్కూల్స్ సందర్శన

కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్కార్యక్రమంలోభాగంగా భారత్దేశం తరపున జర్మనీ నార్వే దేశాలలో అంబాసిడర్లుగా పని చేస్తున్న పి. హరీష్గారు, బి. బాలభాస్కర్ గారితో పాటు ఇతరప్రతినిధుల బృందం విశాఖపట్నం జిల్లాలలో ప్రభుత్వపాఠశాలల పనితీరును పరిశీలించారు. అక్టోబర్ 17వ తేదీ భీమునిపట్నం మండలంలో కె. దిబ్బడ పాలెం ప్రాథమిక పాఠశాలను, కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు.



విద్యార్థులతో పలు విషయాలు మాట్లాడారు. విద్యార్థుల యొక్క ఆంగ్లభాష నైపుణ్యాన్ని పరిశీలించిముచ్చటపడ్డారు.

పాఠశాలలోఅమలవుతున్ననాడునేడుకార్యక్రమంలోకల్పించిన వసతులు, వంటగది, గ్రంథాలయం, లేబరేటరీ మొదలగు వాటిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో అందజేస్తున్న మెనూ పరిశీలించారు.



వీరితో పాటు జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి L.చంద్రకళ ,డైట్ప్రిన్సిపాల్శ్రీ యు.మాణిక్యంనాయుడు, అధ్యాపకుడు జి జి ఎ స్నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## టీచింగ్ ప్రాక్టీసులో ఛాత్రోపాధ్యాయులు

2021-23 బ్యాచ్ఛాత్రోపాధ్యాయులు అక్టోబర్ 25 నుండి నవంబర్ 5వ తేదీ వరకు టీచింగ్ప్రాక్టీస్నిమిత్తం జిల్లాలో పలు పాఠశాలకు చేరుకున్నారు. తెలుగు, గణితం సబ్జెక్టులలో ప్రైమరీ లోవర్ప్రైమరీ తరగతులకు పాఠ్య బోధన చేయనున్నారు. ఇందుకు సంబంధించిన పాఠ్యప్రణాళిక తయారీపై అక్టోబరు 21, 22, 23 తేదీలలో జిల్లావిద్యాశిక్షణసంస్థ, భీమునిపట్నంలో ప్రాఠ్య ప్రణాళిక తయారీ సాధన జరిగింది

అధ్యాపకులు ఎల్. సుధాకర్ ,జె.మాధవి,






సి.వి. సోమయాజులు గణితం లోనూ, ఎం.మహాలక్ష్మి, జిజివిఎస్నాగేశ్వరరావు తెలుగు లోనూ ప్రార్య ప్రణాళిక








రచనావిధానంతెలుపుతూచాత్రోపాద్యాయులుతో పలు మార్లు రాయించారు. బోదించాల్సిన లెస్సన్ కు




సంబందించిన బోధనోపకరనములను తయారు చేయించారు.



ఉమ్మడి జిల్లాలోని పలు స్కూల్స్ లో 82 మంది ఛాత్రోపాద్యాయులు టీచింగ్ ప్రాక్టీసు చేస్తున్నారు. ఈవిషయంలో సహకరిస్తున్న మండల విద్యా శాఖాధికారులకు, స్కూల్స్ ప్రదానోపాధ్యాయులకు డైట్ ప్రిన్సిపాల్ శ్రీ యు. మాణిక్యం నాయుడు గారు కృతజ్ఞతలు తెలియజేసారు.





చాత్రోపాద్యాయులు తరగతి పాఠ్యంశాలుతో పాటు కో-కరిక్యులర్ అంశాలలో కుడా విద్యార్ధులకు తర్ఫీదుఇవ్వడం జరిగింది.



# జాతీయ సమైక్యతా దినోత్సవం

జాతీయ సమైక్యతా దినోత్సవానికి రాష్ట్ర వ్యాప్తంగా . అన్ని పాఠశాలలో వైభవంగా వేడుకలు నిర్వహించారు. విశాఖపట్నం జిల్లావిద్యా శిక్షణా సంస్థలో అక్టోబర్ 25 నుండి 31 వరకు విద్యా శాఖా ఉత్తర్వులు మేరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించాబడాయి. భిన్నత్వంలో ఏకత్వంను ప్రతిబింబించే ముఖ్యాంశంతో మానవ హారాలు, ర్యాలీలు, వీధి నాటకాలు,కళారూపాలు మొదలగు అంశాలు నిర్వహించి ప్రజల మధ్య ఐక్యత, దేశ భక్తి పెంపొందించే పాటలు ప్రసంగాలతో భీమునిపట్నం వీధులలో అవగాహన కల్పించారు.











డైట్ Principal యు. మాణిక్యం నాయుడు గారు జెండా ఊపి సమైక్యతా ర్యాలి ని ప్రారంభించారు. Vice-principal ఎస్. సుధాకర్, షెక్ అల్లా ఉద్దీన్ లు ఐక్యత దినోత్సవానికి సారధ్యం వహించి నడిపించారు. అధ్యాపకులు త్ర్వినాధరావు, మాధవి, హరిణి,మహాలక్ష్మి, గొట్టేటి రవి, సోమయాజులు తదితరులు ప్రధమ సెమిస్టరు చాత్రోపాధ్యులు తో కలసి ఉత్సాహంగా పాల్గొన్నారు.


# భీమునిపట్నంలో బాల సదన్ ....షేక్ అల్లా ఉద్దిన్




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదన్ భీమునిపట్నం తో పాటు విశాఖపట్నం జిల్లా జిల్లా వ్యాప్తంగా మొత్తం ఆరు చోట్ల బాల సదన్ నిర్వహిస్తున్నారు అవి భీమిలి పట్నం, కసింకోట, నర్సీపట్నం, పాడేరు, చింతపల్లి లో గరిష్టంగా 60 మందికి ఆశ్రయం కల్పించవచ్చు. కేవలం బాలికల కొరకు మాత్రమే ఇవి ఉన్నాయి. అనాధలు, నిరాశ్రయులు మాత్రమే అర్హులు. సంబంధిత శాఖ చేసిన నోటిఫికేషన్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. కేవలం ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు మాత్రమే చదువుకోగలరు. ఆరు నుంచి 10వ తరగతి వరకు దగ్గరలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు విద్య నభ్యసించుటకు అవకాశం ఉంది. నిరాశ్రయులు, తల్లి దండ్రులు లేనివారు మాత్రమే అర్హులు.

బాల సదన్ భీమునిపట్నం యొక్క పూర్వాపరాలను మనం పరిశీలించినట్లయితే మొట్టమొదటిసారిగా 1968వ సంవత్సరంలో స్థాపించి 1979వ సంవత్సరంలో పక్కా భవనం లోనికి మార్చడం ఐనది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐసిడిఎస్ చిల్డ్రన్ హోమ్ వర్కింగ్ విమెన్ శిశు గృహ వీటిలో చిల్డ్రన్ హోమ్స్ ఒకటి. దీన్నే చిల్డ్రన్స్హోమ్అంటారు. 1979 నుంచి 2015 వరకు పదవ తరగతి వరకు బాలికలు విద్యను అభ్యసించే అవకాశం ఉండేది. కానీ ప్రభుత్వ ఆదేశాల అనుసారం ప్రస్తుతం ఐదవ తరగతి వరకు మాత్రమే అవకాశం ఉంది .

విద్యార్థుల యొక్క దినచర్య మనం పరిశీలించినట్లయితే ఉదయం ఐదు గంటలకు ప్రార్థన తో ప్రారంభమై స్టడీ అవర్ 6 గంటల నుండి 7 గంటల వరకు తర్వాత టిఫిన్ 7 గంటల 30 నిమిషాల నుంచి 8 గంటల వరకు మధ్యాహ్న భోజనం సంబంధిత పాఠశాలలో ఏర్పాటు చేస్తారు తిరిగి సాయంత్రం స్నాక్స్ తర్వాత నైట్ స్టడీ 8 గంటల నుంచి ఎన్ని గంటల దాకా ఉంటుంది భోజనానంతరం 9 గంటల 30 నిమిషాలకు ఎవరి కేటాయించిన వాళ్ల గదులలో నిద్రకు ఉపక్రమిస్తారు. భోజన మెను చూసినట్లయితే ఉదయం పాలు, వారానికి ఆరు గుడ్లు ,ప్రతి రోజూ ఒక అరటిపండు వారానికి మూడు రోజులు చికెన్ అందిస్తారు పనిచేస్తున్నటువంటి సిబ్బందికి సమాచారానికి వ స్తే ఇక్కడ superintendent post ప్రస్తుతంరెగ్యులర్ గా పని చేస్తున్నారు మిగిలినవి అన్నీ పార్ట్ టైం / కాంటా క్ట్ ప్రాతిపదికగా పని చేస్తు న్నారు .



బాలల కవితల పోటీలు లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా విద్యార్థులు చుపిన ఉత్సాహం అభినందిచదగ్గది. దీనికి కారణం ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రేరణే కారణం.

బాలల దినోత్సవం సందర్బంగా 'భీమిలి డైట్ సమాచార స్రవంతి' మాస పత్రికనిర్వహించిన బాలల కవితల పోటీకి వచ్చిన అనూహ్య స్పందన అభినందించ దగ్గది. ఇది విద్యార్థులలో ప్రేరణ కలుగజేసిన ఘనత కూడా ఉపాధ్యాయులది. పిల్లలలోని భావుకత, సృజనాత్మకత, ఆలోచన వారి కవితలలో తేటతెల్లమవుతున్నాయి. పోటీలలో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ.... ఫలితాలను ప్రకటిస్తున్నాము.

**కేటగిరి: జూనియర్స్: 5-7 తరగతులు**

ప్రదమ బహుమతి: రౌతు హాసిని, 5వ తరగతి, యం.పి.పి. స్కూల్, హెచ్.సి. వెంకటాపురం, చినగదిలి మండలం.
రెండవ బహుమతి: పి.హేమశ్రీ, 5వ తరగతి, యం.పి.పి. స్కూల్, బత్తివానిపాలెం, కె.కోటపాడు మండలం.
మూడవ బహుమతి: జె. మనస్విని, 5వ తరగతి, యం.పి.పి. స్కూల్, హెచ్.సి. వెంకటాపురం, చినగదిలి మండలం.

**కేటగిరి: సీనియర్స్: 8-10 తరగతులు**

ప్రదమ బహుమతి: టి. వసంతి, 10వ తరగతి, జి.ప.హై స్కూల్, నడుపూరు, పెదగంట్యాడ మండలం.
రెండవ బహుమతి: యమ్. గంగా భవాని, 10వ తరగతి, జి.ప.గర్ల్స హై స్కూల్, నక్కపల్లి, నక్కపలి మండలం.
మూడవ బహుమతి: పి. గ్రీష్మంత్, 8వ తరగతి, జి.ప.హై స్కూల్, ఆరిపాక, సబ్బవరం మండలం.

*విజేతలకు బహుమతి ప్రధానం తేది, స్థలము వారి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఫోన్ ద్వారా తెలియజెయబడును.*

......ఎడిటర్

నవంబరు 26 వ తేదీ సాంఘిక శాస్త్ర దినోత్సవం సందర్బంగా ఉమ్మడి జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు భిమిలి డైట్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ క్విజ్ నిర్వహించబోతుంది. 15 నిమిషాలలో 30 ప్రశ్నలకు జవాబులు ప్రకటించిన సమయానికి గూగుల్ ఫారంలో నింపవలెను. క్విజ్ తేది: 24 నవంబరు 2022. సమయం: మధ్యాహ్నం 2 గం..లకు. గూగుల్ ఫారం లింక్ జిల్లాలందలి అన్ని ప్రముఖ వాట్స్‌ప్ గ్రూపులలో పంపబడును.

## బాలల దినోత్సవ స్పెషల్

### బాలల కవితల పోటీలలో ప్రదమ బహుమతి పొందిన కవితలు

బాలలం మేము బాలలం
తొలి ఉషస్సు ముంగిలిలో
మెరిసే బంగారు కిరణాలం...

బాలలం మేము బాలలం
అవని పూతోటలో వెలసిన చిరు మొగ్గలం
చిరుజల్లులసవ్వడితో పరవశించు పావలం

బాలలం మేము బాలలం
స్వచ్చమైన మనసుకు సాక్షులం
చిరునవ్వుల మోములకు చిరునామాలం

బాలలం మేము బాలలం
భరత జాతి గర్వించే భావి భారత పౌరులం
బంగారు భవితకు పునాదులం

.......టి. వాసంతి

ఓ బాలలారా- రేపటి పౌరులారా..
సంస్కారం నేర్వండి-చక్కగా చదువుకొండి
తల్లి దండ్రుల నమ్మకాలు-వమ్ము చేయక బతకండి

ఆటలు ఆడాలి పాటలు పాడాలి
అందరితో మంచిగ
సుబుద్ధిగ మెలగాలి
మాటలు కోటలు దాటద్దు
అడుగు తడబడద్దు

హామీలు ఇవ్వవద్దు
ఇచ్చినాక తప్పొద్దు
జీవితాలతో చెలగాటమొద్దు
అమ్మ ప్రేమకు సాటిరావు

మనిషికున్నవి రెండు దారులు
మంచి ఒకటి చెడు ఒకటి
వొావరించేది గురువు
ఎంచుకొనేది మీరు

.......రౌతు హాసినీ

# Mana Badi Nadu Nedu Works in Progress


















Mid Day Meal scheme Central Observer Sri Bupesh Kumar from MoE, New Delhi visited Visakhapatnam district schools on 28.10.2022. DEO Smt. L.. Chandrakala, Dy. Educational Officer Yelamanchili Sri Lakshmana Rao, DIET Lecturer Sri. GGS Nageswara Rao, Pendurthi MEO Sri Pydapu naidu participated in this visits.











**4 day Training to assistant Project Managers on Non-academic aspects is inaugurated on 31st October 2022 at APHRDI, Visakhapatnam by Smt. M. Jyothi kumara garu, RJDSE, Zone-1, Smt. L. Chandra Kala garu DEO, Visakhapatnam, Sri. P. Ramesh garu, DEO ASR Paderu, Sri. Venkateswara Rao garu DEO Vizianagaram, Sri B. Srinivas garu, APC, SS, Vizag, Sri. A. Swamy naidu APC, Vizianagaram, Sri V. Suresh SERP state Observer and Dy. Directors, DRDAs of Visakhapatnam, Vizianagaram and ASR Paderu.**




**DIET Lecturer G Ravi acted as one of the Resource person in APMs Training Programme**

November 2022 Edition




# భీమిలి డైట్
## సమాచార స్రవంతి

పత్రిక పై మీ అభిప్రాయాలు పంపవలసిన చిరునామా:

ప్రిన్సిపాల్,
ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ,
భీమునిపట్నం,
విశాఖపట్నం జిల్లా
ఆంధ్రప్రదేశ్ - 531163

**PRIVATE CIRCULATION ONLY**